డా. ముక్కామల అప్పారావు

ఆత్మకథ

# ఉత్సాహమే ఊపిరిగా

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | నేను ఒక ప్రహేళికను | 11 |
| 2 | మా ఊరు | 15 |
| 3 | తాత – నాయనమ్మ | 17 |
| 4 | నాన్నా! | 21 |
| 5 | అమ్మా! నేనేమివ్వగలను...? | 23 |
| 6 | తప్పటడుగులు | 30 |
| 7 | విద్యాధనం సర్వధన ప్రధానం | 40 |
| 8 | కొత్తగా రెక్కలొచ్చెనా! | 47 |
| 9 | మనసులు కలిసిన వేళ.... | 67 |
| 10 | అమెరికా పాఠాలు | 73 |
| 11 | అపర్ణే నాకు అమ్మ! | 83 |
| 12 | వాహనాల నగరం ఫ్లింట్ | 87 |
| 13 | ఆచార్య దేవో భవ! | 91 |
| 14 | కలిసి ఉంటే కలదు బలం | 107 |
| 15 | శ్రీగురుభ్యోన్నమః | 123 |
| 16 | ‘తానా’ తొలిరోజుల్లో.. | 145 |
| 17 | ఆణిముత్యాలు మా పిల్లలు | 156 |
| 18 | సామాన్యులదే ‘ఎన్నారై’ | 166 |
| 19 | జై శ్రీమన్నారాయణ! | 179 |

| | | |
|---|---|---|
| 20 | వైఫల్యాలు కాదు, విజయ సోపానాలు! | 189 |
| 21 | ఆయుష్మాన్ భవ! | 195 |
| 22 | అతిథి దేవోభవ! | 201 |
| 23 | జననీ జన్మ భూమిశ్చ.... | 205 |
| 24 | అనాథలు కాదు, అపర దుర్గమ్మలు! | 224 |
| 25 | ఈ కృషిలోనే నా వానప్రస్థం | 233 |
| 26 | అలా ఉంటే సంపూర్ణమైనట్టే! | 236 |
| 27 | సన్నుతి | 242 |

# 1
# నేను ఒక ప్రహేళికను

తేదీ : 2009 మార్చి 9

ప్రదేశం : అమెరికా దేశ రాజధాని వాషింగ్టన్ డీసీ

వేదిక : అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఫౌండేషన్ హాల్

సందర్భం : డాక్టర్ నాథన్ డేవిస్ ఇంటర్నేషనల్ అవార్డ్ ఇన్ మెడిసిన్

ఎంతోమంది ప్రముఖులు, అతిథులతో ఆ హాలు కళకళలాడిపోతోంది.

అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చే అంతర్జాతీయ స్థాయి అవార్డుల ప్రదానం ఆ సాయంత్రం అక్కడ జరగబోతోంది. ఆ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ నాథన్ స్మిత్ డేవిస్ పేరు మీద 1989 నుంచి ఇస్తున్న అవార్డులు అవి.

వైద్యరంగంలో జీవితకాలం కృషి చేసినవారికి ప్రతి ఏటా ఇచ్చే అత్యున్నత పురస్కారాలు అవి.

ఆ రోజు అవార్డులు అందుకోవలసిన వ్యక్తుల్లో నా పేరూ ఉంది.

సభకు నాతోపాటు నా భార్య సుమతి, మా అబ్బాయి బాబీ – కోడలు నీతా, అమ్మాయి అపర్ణ – అల్లుడు రిచర్డ్, ఇంకా వాషింగ్టన్ చుట్టుపక్కల ఉంటున్న నా బంధువులు, స్నేహితులు, అందరూ వచ్చారు.

'ఇండియాలోని ఆంధ్రప్రదేశ్‌లో – బుద్ధవరం అనే ఒక చిన్న పల్లెటూరులో పుట్టిన డాక్టర్ ముక్కామల అప్పారావు ఇప్పటికి నలభయ్యేళ్లుగా ఇటు అమెరికాలోనూ, అటు ఇండియాలోనూ వైద్యరంగంలో ఎంతో కృషి చేస్తున్నారు. అమెరికన్ వైద్య వ్యవస్థలో కొన్ని మార్పులకు శ్రీకారం చుట్టిన ఆయన, ఇండియాలో 'ఎన్నారై మెడికల్ కాలేజ్, హాస్పిటల్'ను స్థాపించడం ద్వారా, సామాన్యులకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని